క్లుప్తంగా

మహనీయులను స్మరించుకుందాం

మహబూబాబాద్ అర్బన్: ఈ నెల 11న జరుగనున్న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జిల్లా కేంద్రంలోని ఇల్లందు బైపాస్‌రోడ్డు పూలే జంక్షన్‌లో ఉదయం 7 గంటలకు స్మరించుకుందామని మహబూబాబాద్ అథ్లెటిక్, మా అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రం ఆదివారం పిలుపునిచ్చారు. వేడుకలకు ప్రజాసంఘాల నాయకులు, ఉద్యమ, ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవాదులు, వైద్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ప్రశాంతంగా ముగిసిన ప్రవేశపరీక్ష

డోర్నకల్: మండలంలోని చిలుకోడు శివారు మోడల్ స్కూల్‌లో ఆదివారం మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఉదయం 6వ తరగతిలో ప్రవేశానికి జరిగిన పరీక్షకు 177 మందికి 116 మంది విద్యార్థులు హాజరుకాగా మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 125 మందికి 116 మంది హాజరైనట్లు స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణభాను తెలిపారు. ఎండతీవ్రత ఎక్కువగా ఉండడంతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

కానూరి వర్ధంతి సభను జయప్రదం చేయాలి

బయ్యారం: ఈ నెల 10న బయ్యారంలో నిర్వహించనున్న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు కానూరి వెంకటేశ్వరరావు వర్ధంతి సభను జయప్రదం చేయాలని సమాఖ్య జిల్లా అధ్యక్షుడు తారాచంద్ పిలుపునిచ్చారు. సభను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం బయ్యారంలో ప్రచారం నిర్వహించి పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యలపై ప్రజలను చైతన్యం చేసి ఉద్యమాల వైపు పయనించేలా కానూరి వహించిన పాత్రను కొనియాడారు. కార్యక్రమంలో పీవైఎల్, ఏఐకేఎంఎస్, పీడీఎస్‌యూ, ఇఫ్టూ నాయకులు వీరభద్రం, సంగన్న, రాకేష్, మురళి, నాగేశ్వరరావు, బిచ్చు, శేషు తదితరులు పాల్గొన్నారు.

కోచ్‌కు ఆర్థికసాయం



కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన వాలీబాల్ కోచ్ సట్ల భిక్షపతి అనారోగ్యానికి గురయ్యాడు. ఈమేరకు స్పందించిన అతడి శిష్యులు రమేష్, సంతు, ప్రవీణ్, శ్రీనివాస్‌లు కలిసి రూ.5,116లను జమ చేసి భిక్షపతికి ఆదివారం అందజేశారు. ఎంతోమంది వాలీబాల్ క్రీడాకారులను తీర్చిదిద్దిన భిక్షపతిని ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



డోర్నకల్ : స్థానిక శాంతినగర్‌లో రంజాన్ పండుగను పురస్కరించుకుని ఆదివారం పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎంఏ వాజీద్ ఆధ్వర్యంలో పట్టణంలోని పేద ముస్లింలకు బియ్యం, నూనెతో పాటు ఇతర నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాజీద్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం రంజాన్ పండుగ సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జాఫర్, ఫెరోజ్, ఎండీ.అజీమ్, షేక్ యాజీన్, షేక్ మీరజ్ పాల్గొన్నారు.

కూల్.. కూల్‌గా



నెహ్రూసెంటర్ : ఎండ తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న తరుణంలో మజ్జిగ, చల్లటి పానీయాలు తాగేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. జిల్లా కేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో ఉన్న మజ్జిగ సెంటర్‌కి ప్రజల తాడికి ఆదివారం పెరిగింది. ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు మజ్జిగ తాగుతూ ఇలా కనిపించారు.

రైతుకు సన్మానం

నెల్లికుదురు: మొక్కజొన్న పంటసాగులో అధిక దిగుబడి సాధించిన మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన రైతు పేర్నాక సుధాకర్‌ను ఆదివారం గోదావరి ప్లాంట్ సాన్స్ వారి డిలైట్ మొక్కజొన్న కంపెనీ వారు సన్మానించారు. రైతు వ్యవసాయ క్షేత్రంలో ప్రదర్శనకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పరమేశ్వర ఆగ్రో ఏజెన్సీస్ దేవా సందీప్, కంపెనీ ఏఎస్ఎం రాజు, అన్వేష్ పాల్గొన్నారు.

బీజేపీకి డబుల్ డిజిట్ ఖాయం

- బీజేపీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి ధర్మారపు వెంకన్న

మరిపెడ రూరల్ : తెలంగాణలో ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి డబుల్ డిజిట్ ఖాయమని బీజేపీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి ధర్మారపు వెంకన్న అన్నారు. మరిపెడలో పార్టీ కార్యాలయంలో డోర్నకల్ అసెంబ్లీ కన్వీనర్ బలుగురి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండల అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధర్మారపు వెంకన్న హాజరై మాట్లాడారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించడం కోసం బూత్ కమిటీలను పటిష్టపరిచి ఇంటింటికి ప్రచారం నిర్వహించాలన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి 400 సీట్లు సాధించి కొత్త చరిత్రను సృష్టిస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బానోతు కృష్ణ, భూక్య కాంతమ్మ, జనార్దన్, పట్టణ అధ్యక్షుడు లింగంనాయక్, జోగి దిలీప్, గండగాని భరత్‌గౌడ్, గంగాధర్, కొమ్ము శోభన్, వీరన్న, హుస్సేన్‌నాయక్, జగన్, సుధాకర్ పాల్గొన్నారు.



మరిపెడ రూరల్ : మాట్లాడుతున్న వెంకన్న



గార్ల : మాట్లాడుతున్న నాగమణి

మోసపూరిత హామీలను నమ్మి ఓటెయ్యొద్దు

గార్ల: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలిచేందుకు మోసపూరిత హామీలను ఇస్తుందని, రాష్ట్ర ప్రజలు వాటిని నమ్మవద్దని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నిన్న జరిగిన తుక్కుగూడ బహిరంగ సభలో పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచేందుకు రాహుల్‌గాంధీ వచ్చి మోసపూరితమైన వాగ్దానాలు చేమడం జరిగిందన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారం చేపట్టి 4 నెలలు గడుస్తున్నా నేటికీ వాటిని అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. తక్కువ జనాభా ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి ఎక్కువ సీట్లు కేటాయించారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్‌కు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు జంపాల శ్రీను, ఉపాధ్యక్షుడు ఎడ్ల రాజశేఖర్, మండల కార్యదర్శి బి వెంకన్న, పూనెం రాంబాబు, వీర్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

కష్టజీవుల హక్కులసాధనకు పోరాడాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వీరయ్య

మరిపెడ రూరల్: ఎర్ర జెండా ఆధ్వర్యంలో కష్టజీవుల హక్కుల కోసం నిరంతరాయంగా పోరాడాలని సీపీఐ(ఎం) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు అలువాల వీరయ్య పిలుపునిచ్చారు. మండలంలోని చిల్లంచర్లలో కామ్రేడ్ తూము మల్లయ్య సంస్మరణ సభ ఆదివారం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సభకు మండల కార్యదర్శి దుండి వీరన్న అధ్యక్షతన వహించగా వీరయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మల్లయ్య కార్మికుల హక్కుల సాధనకు పోరాడారని పేర్కొన్నారు. అంగన్‌వాడీ, ఆశ, కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాధి కూలీల హక్కుల కోసం ఎర్రజెండా ఆధ్వర్యంలో జరిగే పోరాటంతో ముందుండి నడిపించాడన్నారు. కార్యక్రమంలో పలు పార్టీలు, సంఘాల నాయకులు గునిగంటి కమలాకర్, బొల్లం అశోక్, అవుల మల్లయ్య, కొండ ఉప్పలయ్య, బాణాల రాజన్న, నందిపాటి వెంకన్న, కందాల రమేష్, కొయ్యాడ రామయ్య, అల్లి శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్, షరీఫ్,స్టాలిన్, కృష్ణయ్య, వెంకన్న, మల్లన్న, మీనమ్మ, విజయ్, పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.



సంస్మరణ సభలో మాట్లాడుతున్న వీరయ్య

ఐదు సాధారణ బోగీలు ఏర్పాటు చేయాలి



కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అశోక్

గార్ల: రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రతి ఎక్స్‌ప్రెస్ బోగీల్లో 5 జనరల్ బోగీలు ఏర్పాటు చేయాలని సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ కేంద్ర రైల్వే శాఖను కోరారు. ఆదివారం గార్లలో ఆయన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి దేశవ్యాప్త కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. నిత్యం రైలు ప్రయాణం చేసే ప్రయాణికులు ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేయాలంటే కేవలం 2 సాధారణ బోగీలు ఉండటంతో సీట్లు దొరకక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమంలో భాగంగా గార్లలో నిర్వహించిన కార్యక్రమానికి వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, వ్యాపారస్తులు ఉద్యమానికి మద్దతు తెలిపి ఉత్తరాలు రాశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్, బి సుందర్, బేతి వెంకటేశ్వర్లు, వినోద్ కుమార్‌జైన్, యాదగిరి, రాజశేఖర్, రజాలిమియా, నారాయణ, అశోక్, రమేష్, పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలపై అప్రమత్తంగా ఉండాలి



సదస్సులో మాట్లాడుతున్న ఎస్సై సంతోష్

మరిపెడ రూరల్: మూఢ నమ్మకాలను ప్రజలు నమ్మవద్దని వాటి దుష్ప్రచారంపై అప్రమత్తంగా ఉండాలని స్థానిక అదనపు ఎస్సై సంతోష్ అన్నారు. మండలంలోని ఉల్లెపల్లిలో మరిపెడ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి మూఢనమ్మకాలు, బాల్యవివాహాలపై జాగృతి పోలీస్ కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న మూఢనమ్మకాలు, హత్యలు, రోడ్డు ప్రమాదాలు, బాల్యవివాహాలు, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి మోసపోకుండా ఉండాలన్నారు. డబ్బుల కోసం కొందరు చేసే మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం ఎస్సైని గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పోలీస్ కళాజాత బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్



కేసముద్రం: మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలోని మసీద్‌లో కేసముద్రంస్టేషన్ మాజీ సర్పంచ్ జాటోత్ సుజాతహరీష్‌నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ, ముస్లింలు సోదరభావంతో మెదలాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు జాటోత్ హరీష్‌నాయక్, నీలం దుర్గేష్, మండల పార్టీ అధ్యక్షుడు ఎండి.నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు గుగులోతు వీరునాయక్, ముత్యాల శివకుమార్, బిర్రు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జమాండ్లపల్లి, మండలంలోని కంబాలపల్లి గ్రామాల్లో ఇరువురు మృతిచెందగా బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆదివారం పరామర్శించారు. జమాండ్లపల్లిలో బీఆర్ఎస్ నాయకులు అంబాల గోవర్ధన్ తల్లి దుర్గమ్మ, కంబాలపల్లిలో మాజీ సర్పంచ్ సంద ఈరన్న తల్లి సుశీల మృతిచెందారు. విషయం తెలుసుకున్న శంకర్ నాయక్ వారి పార్థివదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట బండి వెంకన్న, కుక్కముడి వెంకన్న, శివ, శ్రీను, తేళ్ల శ్రీనివాస్, లూనావత్ అశోక్, షఫీ తదితరులు ఉన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

నిరాశ్రయులకు భోజన వసతి ఏర్పాటు

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో తాత్కాలిక వసతులు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న నిరాశ్రయులకు ఇండియన్ పెంతె కోస్తు (ఐపీసీ) చర్చి ఆధ్వర్యంలో ఆదివారం భోజనాలు ఏర్పాటు చేశారు.చర్చిలో అన్నదానం ని ర్వహించగా తమతో పాటు నిరాశ్రయులకు కూడా సమాన అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో భోజనాలు ఏర్పాటు చేశామని చర్చి పాస్టర్ మోజెస్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్, కురవి గేట్ ఆర్‌ఓబీ, ఆర్టీసీ బస్టాండ్, ఇతర ప్రాంతాల్లో పేదలు, నిరాశ్రయులకు తమవంతుగా సహకారం అందించామన్నారు. కార్యక్రమంలో లిల్లి అమ్మగారు, కరుణాకర్, రామ్ పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో భోజనాలు అందిస్తున్న పాస్టర్ మోజెస్, తదితరులు →



పక్షుల ప్రేమికుడు



పక్షులకు నీళ్లు దాణా పెడుతున్న యువసంకీర్త్

గార్ల : పగటి ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్న తరుణంలో గార్లకు చెందిన దువ్వ యువసంకీర్త్ ఇంటి ముందు ఉన్న చెట్టుకు నీళ్లు, దాణా ఓ బాక్స్‌లో పెట్టి ఏర్పాటు చేశాడు. దీంతో ఆ వీధి ప్రజలు పక్షుల ప్రేమికుడిని అభినందిస్తున్నారు. చిన్నతనంలోనే పక్షులపై ప్రేమతో యువ సంకీర్త్ వేసవికాలంలో పక్షుల కోసం నీళ్లు దాణా మేత అందించడం అభినందనీయమని ఈ ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు.

కంఠమహేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

మరిపెడ రూరల్: మండలంలోని రాంపురం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవం కంఠమహేశ్వరస్వామి వారికి ఇటీవల నూతన ఆలయాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా ఆలయ వార్షికోత్సవాన్ని గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, కాంట్రాక్టర్ రామడుగు అచ్చుత్‌రావు, మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి శ్రీనివాస్, రాంపెల్లి రవి, దుస్స నర్సయ్య, కృష్ణ, జయమ్మ, సత్యశ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

పూర్వవిద్యార్థుల సమ్మేళనం



గార్ల: స్థానిక సమత హైస్కూల్లో 2006–07 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. నాటి గురువులు జవ్వాజి నరసింహారావు, సరోజిని, రంగారావు, తదితర ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

రామయ్య మృతి పార్టీకి తీరని లోటు

గార్ల: మండలంలోని మద్దివంచలో పాతూరి రామయ్య మృతి సీపీఐ పార్టీకి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి అన్నారు. ఆదివారం రామయ్య సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, కట్టి బోయిన శ్రీనివాసరావు, జంపాల వెంకన్న, సారిక శ్రీనివాస్, బిక్షమయ్య, రాగం రమేష్ పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న విజయసారథి

గుంత తవ్వారు.. వదిలేశారు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వివేకానంద సెంటర్‌లో మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మతులు కోసం గుంతను తవ్వి వదిలేశారు. ఈ గుంత తవ్వి సుమారు 10 రోజులు కావస్తున్నా మరమ్మతులు చేయడం లేదని నిరుపయోగంగా వదిలేయడంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా ఈ సెంటర్ ఈదులపూసపల్లి, రైల్వేస్టేషన్, నర్సంపేట రోడ్లకు కలుపుకొని ఈ జంక్షన్ ఉంటుంది. ఏదైనా పెద్ద ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు అవుతారని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు స్పందించి గుంతను పూడ్చివేయాలని స్థానికులు కోరుతున్నారు.



గుంతను తవ్వి వదిలేసిన దృశ్యం

ప్రయాణికుల అవస్థలు

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో బస్సులు ఎక్కడం కోసం ప్రయాణికులు బస్సు షెల్టర్ లేక మండుటెండలో అవస్థలు పడుతున్నారు. ఎండలు మండుతుండగా పలువురు మహిళా ప్రయాణికులు నీడలేకపోవటంతో ప్రధాన రోడ్డుపై ఉన్న మదర్ థెరిస్సా విగ్రహం నీడలో బస్సు కోసం వేచి ఉన్నారు. బస్సుషెల్టర్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



మదర్ థెరిస్సా విగ్రహం నీడలో బస్సు కోసం వేచి ఉన్న మహిళలు

క్రైం కార్నర్

భూ తగాదాలో ముగ్గురిపై కేసు

దంతాలపల్లి : మండలంలో భూతగాదా కేసులో ముగ్గురిపై కేసు నమోదు చేసిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఎల్లు పిచ్చిరెడ్డి, రాఘవరెడ్డి ఇద్దరు అన్నదమ్ములు వారి ఇరువురి మధ్యలో వారసత్వంగా ఉన్న భూతగాదా కోర్టులో నడుస్తుంది. ఆదివారం రాఘవరెడ్డి కుమారులైన కృష్ణారెడ్డి, రామ్‌రెడ్డిలు ఆ భూమిలో ఉప్పలమ్మ పండుగ చేసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న పిచ్చిరెడ్డి కుమారుడు శ్రీనివాస్‌రెడ్డి కోర్టులో ఉన్న భూమిలో మీరు ఎలా పండుగ చేస్తున్నారు. తీర్పు వచ్చే వరకు ఆగాలి కదా అని తన చిన్నాన్న రాఘవరెడ్డి కుమారులు కృష్ణారెడ్డి, రామ్‌రెడ్డిని అడిగాడు. దీంతో కోపానికి గురైన కృష్ణారెడ్డి, రామ్‌రెడ్డి, వారి సోదరి శోభ మా పండుగను ఎలా ఆపుతావని శ్రీనివాస్‌రెడ్డిని కొట్టారు. శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదు మే రకు కృష్ణారెడ్డి, రాంరెడ్డి, శోభపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కరుణాకర్ తెలిపాడు.

చికిత్స పొందుతున్న బాలిక మృతి

మహబూబాబాద్‌రూరల్ : చికిత్స పొందుతూ బాలిక మృతి చెందిన సంఘటన మండలంలోని ఆమన్‌గల్‌లో ఆదివారం చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై వి.దీపికరెడ్డి కథనం ప్రకారం.. ఆమన్‌గల్‌కు చెందిన ఆరెపల్లి మహేష్–హైమ దంపతుల మధ్య కొద్ది రోజుల క్రితం కుటుంబ తగాదా జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో వారి పెద్ద కుమార్తె నవ్య(14) మనస్తాపానికి గురై ఈనెల 4న రాత్రి ఇంటి వద్ద గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆ స్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందింది. బాలిక తండ్రి మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అప్పగించినట్లు తెలిపారు.

గుడుంబా విక్రేతపై కేసు నమోదు

గార్ల: మండలంలోని చిన్నకిష్టాపురం గ్రామానికి చెందిన భూక్యా వీరన్న ఇంట్లో అక్రమంగా నాటుసారా విక్రయిస్తుండగా ఆదివారం దాడి చేసి అతని నుంచి 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నామన్నారు. అతనిపై కేసు నమో దు చేసినట్లు ఎస్సై జీనత్‌కుమార్ వెల్లడించారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

బయ్యారం: మండలంలోని కాచనపల్లి పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న గుడుంబా స్థావరాలపై ఆదివారం పోలీసులు దాడులు నిర్వహించారు. కాచనపల్లి, కిష్టాపురం, మూలపోచారం, రామన్నపేట గ్రామాల్లో సోదాలు నిర్వహించిన పోలీసులకు పలువురి ఇండ్లలో గుడుంబాతోపాటు బెల్లం పానకం లభ్యమైంది. పలువురిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై మౌలానా తెలిపారు.

పెద్దమ్మ తల్లి ఆలయంలో చోరీ

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని గోపాలపురం కాలనీలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో శనివారం రాత్రి చోరీ జరిగింది. హుండీని పగులగొట్టి సుమారు రూ.50 వేల నగదును దోచుకెళ్లారని ఆలయ కమిటీ చైర్మన్ గుండెల రాజు ఆదివారం తెలిపారు. రోజు మాదిరిగానే శనివారం రాత్రి ఆలయాన్ని మూసి వెళ్లారు. ఆదివారం ఉదయం అర్చకులు వచ్చి చూడగా గర్భగుడి తలుపు తాళాలు పగులగొట్టి ఉన్నాయి. పోలీసులకు ఫిర్యాదు చేయగా టౌన్ సీఐ దేవేందర్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

నల్లబెల్లం, పటిక పట్టివేత

మహబూబాబాద్ రూరల్ : మండలంలోని చెన్నకిష్టాపురంలోని ఓ ఇంట్లో నిలువ ఉంచిన 50 కిలోల నల్ల బెల్లం, రెండు కిలోల పటిక స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. సుమన్, నరేష్‌లపైకేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

'నా గమనం' పుస్తకావిష్కరణ

డోర్నకల్ : మండలంలోని మన్నెగూడెం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు, కవి కొంపెల్లి రామయ్య రచించిన నా గమనం పుస్తకావిష్కరణ ఆదివారం ఖమ్మం శివారు పల్లెగూడెంలో జరిగింది. వికాస వేదిక సాహితీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీక్రోధి నామ తెలుగుసంవత్సర ఉగాది సంబరాల్లో రామయ్య పుస్తకం నా గమనంను డాక్టర్ ఎస్‌పీవీ కిషోర్‌బాబు ఆవిష్కరించారు. కవిగా ఉపాధ్యాయుడిగా, విశ్లేషకుడిగా రామయ్య గుర్తింపు పొందారని ఆహుతులు అభినందించారు. అనంతరం రామయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సాధనాల వెంకటస్వామినాయుడు, మువ్వా శ్రీనివాసరావు, రామడుగు నర్సింహాచార్యులు, లెనిన్ శ్రీనివాస్, బుక్కా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రామయ్యను సన్మానిస్తున్న కవులు

చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు

డోర్నకల్: చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని డోర్నకల్ సీఐ ఉపేందర్‌రావు హెచ్చరించారు. మండలంలోని గొల్లచర్ల, చాప్లాతండా, కస్నాతండా, పాతదుబ్బతండా, డాక్టర్ కొత్తదుబ్బతండా గ్రామాల్లో ఆదివారం సీఆర్‌పీఎఫ్ బలగాలతో స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా పెడుతున్నామని, అక్రమవ్యాపారాలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై సంతోష్‌రావు పాల్గొన్నారు.



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు